

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో మాట్లాడుతున్న జెసి ఎన్. మౌర్య

సంక్షోభంలో వ్యవసాయం

- ప్రభుత్వాల మెడలు వంచేలా పోరాడాలి
- 'వ్యవసాయ రంగ సంక్షోభం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి'

సదస్సులో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/క్రైం

వ్యవసాయం మీద ఆధారపడే రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు సంక్షోభంలో ఉన్నారని, వ్యవసాయాన్ని ఆధారం చేసుకుని వ్యాపారం చేస్తున్న వాళ్లు లాభాల్లో ఉన్నారని వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వాల మెడలు వంచేలా పోరాడాలన్నారు. కర్నూలు ఎంపిపి హాల్లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ అధ్యక్షతన ఆదివారం "వ్యవసాయ రంగ సంక్షోభం – కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి" అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఎఐకెఎస్ అఖిల భారత ఉపాధ్యక్షులు టి.సాగర్ మాట్లాడుతూ దేశంలో ఏటా పదివేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, అవి పాలకులు చేస్తున్న హత్యలని తెలిపారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తామని ఎన్నికల ముందు మోడీ చెప్పి అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించాలన్నారు. ప్రభుత్వ బ్యాంకుల నుంచి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వర రావు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని, విదేశాలకు పారిపోయే వాళ్లకు రుణాలు ఇచ్చాయని తెలిపారు. అవసరమైన నీటి వనరులు ఉన్నా వర్షం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని, ఇప్పటికీ 60 శాతం పంటలు వర్షం పైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు. ఎకరాకు కనీసం రూ.పది వేలు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని భూపేంద్ర సింగ్ కమిటీ సిఫార్సు చేసినా ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ ఈనెల 15, 16, 17 తేదీల్లో ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరగనున్న సందర్భంగా ఈ సదస్సును ఏర్పాటు చేశామన్నారు. రైతాంగాన్ని కష్టాల నుంచి బయటపడేసేందుకు హామీలు అమలు చేయాలని ప్రభుత్వాలను ప్రశ్నించడానికి ఈ ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు సంక్షోభంలోకి నెట్టివేయబడ్డారన్నారు. గతంలో 500 రైతు సంఘాలు ఒక్కటై ప్రభుత్వాల మెడలు వంచాయని, రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలు సాగిస్తామని తెలిపారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతాలకు సాగు నీటి కోసం ప్రత్యేక బడ్జెట్ పెట్టాలని కోరినా పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి చెందిన ప్రాంతాలకే నిధులు పోతున్నాయన్నారు. పాలకుల విధానాలతోనే కరువుతో అల్లాడుతున్నామన్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ప్రభుత్వాల ఎగుమతులు, దిగుమతుల విధానాల వల్ల రైతులకు నష్టం వాటిల్లుతోందన్నారు. రైతులు పండించిన పంటకు మార్కెట్ లేకుండా పోతోందన్నారు. సాగు ఖర్చులు తగ్గేలా పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ పాడి, పంట రైతుల చేతుల్లో లేకుండా పోతున్నాయన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదన్నారు. విత్తన చట్టం లోపభూయిష్టంగా ఉందన్నారు. రైతులెవరూ సుభిక్షంగా లేరన్నారు. ఎంత ఎక్కువ పంట సాగు చేస్తే అంత ఎక్కువ నష్టపోతున్నారన్నారు. పంటలకు ధరలు నిర్ణయించే కమిటీలో రైతు ప్రతినిధులు ఉండాలని, ఉపాధి హామీ నిధుల్లో 50 శాతం వ్యవసాయ రంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల ఆహ్వాన సంఘం నాయకులు ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎఐకెఎస్ అఖిలభారత ఉపాధ్యక్షుడు టి.సాగర్

మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో జెసి ఎన్. మౌర్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విభిన్న ప్రతిభావంతుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య హామీ ఇచ్చారు. కర్నూలు అంబేద్కర్ భవన్‌లో ఆదివారం ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మేప్మా పిడి నాగశివలీల, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయిజ్ ఫాతిమా, డిఎస్‌పి మహబూబ్ బాషా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగులలో ఉన్న అసాధారణమైన ప్రతిభ ఆధారంగా వారిని దివ్యాంగులకు బదులుగా విభిన్న ప్రతిభావంతులని అని పిలుస్తున్నామన్నారు. ఎవరికైనా బియ్యం కార్డు లేని వారికి దరఖాస్తు చేసుకున్నట్లయితే కొత్త బియ్యం కార్డు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వీల్‌చైర్స్‌ను సమకూర్చేందుకుగాను ఐఒపిఎల్ , సిఎస్‌ఆర్ నిధుల కింద రూ.15 లక్షల తీసుకుంటున్నామని, విభిన్న ప్రతిభావంతుల ప్రాంతీయ కార్యాలయం నుండి అనుమతులు రాగానే అవసరం ఉన్నవారికి వీల్‌చైర్స్ ఇస్తామన్నారు. విభిన్న ప్రతిభావంతులలో ఉత్తమ సేవలు అందించిన వారిని, అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడలలో విజేతలకు జాయింట్ కలెక్టర్, డిఎస్‌పి మహబూబ్ బాషా షాలువా, మెమెంటోలు బహూకరించారు. కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ కూడలిలో డాక్టర్. బిఆర్.అంబేద్కర్ భవన్ నిర్వహించిన ర్యాలీని నగర మేయర్ బివై.రామయ్య, కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ విజయ మనోహరి, కర్నూలు మాజీఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, జెండా ఊపి ప్రారంభించారు. స్టేట్ అడ్వైజరి బోర్డ్ కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్, విభిన్న ప్రతిభావంతులు అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.వినోద్, సెక్రెటరీ బి.రామాంజనేయులు, జనరల్ సెక్రెటరీ బి.అనిల్ కుమార్, ఎల్ఎల్‌సి మెంబర్ రజమనెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

పండ్ల తోటల అభివృద్ధి

- తగ్గిన ఉల్లి, పెరిగిన మిరప - మిరపకు రసం పీల్చే పురుగు వల్ల నష్టం
- తుంగభద్ర తీర మండలాల్లో ఆయిల్ ఫామ్
- ప్రజాశక్తితో హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ రామాంజనేయులు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

జిల్లాలో పండ్లతోటలు పూలతోటలు సాగు అధికంగా ఉందని, వ్యవసాయ పంటలకంటే అధిక లాభాలు పండ్ల తోటలు ఇస్తున్నాయని హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ రామాంజనేయులు తెలిపారు. రైతులకు మరింత చేరువగా సేవలను హార్టికల్చర్ అధికారులు, సిబ్బంది అందిస్తున్నారని పేర్కొన్నారు. 50వేల హెక్టార్లకు పైగా పండ్ల తోటల అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు...

జిల్లాలో ఎంత మొత్తంలో పండ్ల తోటలున్నాయి ?

ఎడి : జిల్లా వ్యాప్తంగా పండ్లు మరియు పూల తోటలు కలిపి 50 వేల హెక్టార్లకు పైగా సాగు జరిగింది. ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉంది. వ్యవసాయ పంటలకంటే పండ్లతోటలు అధిక లాభాలను, దిగుబడులను ఇస్తున్నాయి. పూల తోటలు వల్ల సదరు రైతులు లాభాలను అర్జిస్తున్నారు.

ఉల్లి సాగు తగ్గి మిరప పెరిగింది. కానీ ఆకుముడత తెగులు ఎక్కువగా ఉంది. కారణం?

ఎడి: గతేడాదికంటే ఉల్లి సాగు తగ్గింది. అయితే మిరప సాగు పెరిగింది. గతేడాది ఉల్లి ధర లేకపోవడం, ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడం వల్ల ఉల్లిసాగు తగ్గింది. మిరప పెరిగినా తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల మిరపకు ఆకు ముడత తెగులు సోకింది.

మిరపలో ఈ తెగులుకు నివారణ చర్యలు ఏమిటి?

ఎడి : ఆకుముడత తెగులు నివారణకు స్పైనో సైడ్, డైపెన్ తురాన్‌ను వేప నూనెతో కలిపి పిచికారీ చేయాలి. తద్వారా పంట దిగుబడులు పెరుగుతాయి. రైతులు ఇలాంటి సమస్యలు ఉంటే రైతు భరోసా కేంద్రాల్లో హార్టికల్చర్ అధికారులను సంప్రదించవచ్చు.

ఆయిల్ ఫామ్‌ను పెంచాలి అని ప్రభుత్వం చెబుతోంది. ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

ఎడి : జిల్లాలో తుంగభద్ర తీరం వెంట ఉండే మండల కేంద్రాలు, గ్రామాల్లో ఆయిల్ ఫామ్‌కు తగిన వాతావరణం ఉన్న పొలాలను గుర్తించాము. 1000 నుండి 1500 ఎకరాల్లో సాగుకు అవకాశం ఉంది. ఇది ప్రాథమిక అంచనా వేశాము. యాక్షన్ ప్లాన్ ఉంది.

మామిడి దిగుబడులు ఈ ఏడాది ఎలా ఉంటాయి?

ఎడి : మనకు బంగినపల్లి రకం మామిడి ఎక్కు వగా సాగు ఉంది. ఇందులో గతేడాది తేనే మంచు దోమ వల్ల సాగు తగ్గింది. అలాగే పండ్లు పురుగు ఎక్కువగా సోకింది. దీనికి పంట తిస్తేనే క్లోరోఫా యిల్ పాస్ మొదుళ్లలో పిచికారీ చెయ్యాలి. లేదా కాన్ఫిడర్‌ను వేపనూనెతో కలిపి పిచికారీ చెయ్యాలి.

రైతులకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు ఏమైనా ఉన్నాయా?

ఎడి : వ్యవసాయం ద్వారా వర్షాభావ పరిస్థితులు, దిగుబడులు కాస్త అటు ఇటు వస్తాయి. పండ్లు, పూల తోటల వల్ల ఆయా రైతులు అధిక లాభాలు అర్జిస్తున్నారు. పండ్ల తోటలు వేయడం వల్ల సంవత్సరం పంట ఒక సీజన్‌లో వస్తుంది. ఆ రకంగా వ్యవసాయ భూమి వ్యవసాయానికి, పండ్ల తోటలకు వచ్చే భూమిలో పండ్లు, పూలు, కూరగాయలు వేయడం వల్ల రైతులు మరింత లాభాలను పొందుతారు. కూరగాయల వల్ల అధికంగా దిగుబడులు, లాభాలు సాధించిన రైతులు చాలా మంది ఉన్నారు. డ్రిప్ పెట్టుకుని ఆకుకూరలు, కూరగాయలు పెట్టుకుంటే మంచి లాభాలు పొందుతారు.

మతోన్మాదం దిశగా విద్యారంగం

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ - జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా రవికుమార్, నవీన్ పాటి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జాతీయ విద్యావిధానం దేశంలోని విద్యారంగం సంక్షోభంలోకి నెట్టివేయబడిందని మతోన్మాదం వైపు విద్యారంగాన్ని నడిపిస్తున్నారని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ అన్నారు. ఆదివారం కర్నూలు సి క్యాంప్ డ్రైవర్స్ అసోషియేషన్ హాల్లో నిర్వహించిన కర్నూలు జిల్లా కౌన్సిల్ సమావేశాలు ఘనంగా జరిగాయి. కౌన్సిల్ సమావేశానికి ముందు ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని సురేష్ కుమార్ ఆవిష్కరించారు. యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు యల్లప్ప ఆవిష్కరించారు. యుటిఎఫ్ ఉమ్మడి రాష్ట్ర నాయకులు అక్షయ్‌కుమార్ దత్ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లర్పించారు. యల్లప్ప అధ్యక్షతన ప్రారంభమైన ఈ సభలో సురేష్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు మల్లీశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న సంస్కరణలు వల్ల పేద మధ్యతరగతి పిల్లలు విద్యకు దూరమవుతున్నారన్నారు. ఈ పోకడలకు వ్యతిరేకంగా యుటిఎఫ్ మిలిటెంట్ ఉద్యమాలు చేయాలన్నారు. గతపదేళ్లలో విద్యావ్యవస్థలో లోపభూయిష్టమైన విధానాలు అమలౌతున్నాయని దీనిని తిప్పికొట్టాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్.మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ తిరిగితీసుకొచ్చే పార్టీలకే యుటిఎఫ్ మద్దతు ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మనల్ని నిండా ముంచి మోసం చేసిందన్నారు. రివర్స్ పిఆర్‌సితో ఉపాధ్యాయుల జీవితాలపై దెబ్బకొట్టిందన్నారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి అంజిబాబు సౌహార్ధ సందేశం ఇచ్చారు. యుటిఎఫ్ పోరాటాలు చారిత్రాత్మకమైనవని, సమస్యల్ని అధ్యయనం చేస్తూనే పోరాడుతున్నారన్నారు. సామాజిక స్పృహతో పోరాటాలు చేయడం వల్లనే సామాజిక మార్పు సాధ్యమన్నారు. విద్యా వైద్యాన్ని వస్తువుగా చేసిన వ్యవస్థలో మనమున్నామని ఈ వ్యవస్థలో మార్పు తీసుకురావాలంటే మేధావులవల్లే సాధ్యమన్నారు. సిపిఎస్ రద్దు పోరాటంలో సిఐటియు కలసి పోరాడతామన్నారు. ఐక్య ఉద్యమాలు చేద్దామని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు మల్లీశ్వరరావు

యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా రవికుమార్, నవీన్‌పాటి, జిల్లా గౌరవాధ్యక్షుడుగా దావీదు, జిల్లా సహాధ్యక్షులుగా హేమంత్ కుమార్ జీవిత, జిల్లా ఆర్థిక కార్యదర్శిగా యెహోషువ, జిల్లా కార్యదర్శులుగా తిమ్మన్న , నరసింహ, వెంకటేష్, దేవపాలు, ఇబ్రహీం, శ్రీదేవి, లక్ష్మీదేవి, గాదలింగ, భాస్కర్, దుర్గా ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్స్‌లుగా, ఎల్లప్ప, జయరాజు, కాశీం, జీవిత, ఆడిట్ కమిటీ సభ్యులుగా శ్రీనివాసులు, మారెప్ప, సుధాకర్, రామాంజనేయులు, మల్లికార్జున ఎన్నికయ్యారు.

నవీన్‌పాటి - రవికుమార్

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో మాట్లాడుతున్న డాక్టర్ భరత్

విద్యార్థుల భాగస్వామ్యంతో సమాజం మార్పు

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో డాక్టర్ భరత్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

విద్యార్థుల భాగస్వామ్యం తోనే సమాజం మార్పు చెందుతుందని డాక్టర్ భరత్ అన్నారు. కర్నూలు జిల్లా 47వ ఎస్ఎఫ్ఐ మహాసభ సందర్భంగా ప్రతినిధుల సభను కార్మికకర్షకభవన్‌లో డాక్టర్ భరత్ ప్రారంభించారు. సభ ప్రారంభ సూచికగా జిల్లా అధ్యక్షులు రంగప్ప ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. డాక్టర్ భరత్ మాట్లాడుతూ సమాజంలో విద్యావంతులు కావాలన్నా ప్రపంచ స్థితిగతులు అర్థం కావాలన్నా ఎస్ఎఫ్ఐ చేసే పోరాటాల్లో పాల్గొనాలని, దాంతోపాటు మనం చదువుకునే సందర్భాల్లో విజ్ఞానాన్ని పెంచుకోవాలంటే ఎస్ఎఫ్ఐ సంఘం లాంటి విద్యార్థి సంఘంలో పనిచేయాలన్నారు. విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నీరుగార్చేందుకు నూతన విద్యా విధానం ప్రవేశ పెట్టిందన్నారు. దానివల్ల ప్రభుత్వ విద్యను కార్పొరేట్ చేతుల్లో పెట్టేందుకు ఈ నూతన విద్యా విధానం తీసుకొచ్చారని, దాంతోపాటు అనగారిన వర్గాల విద్యార్థులు ప్రధానంగా మహిళలు చదువుకు దూరం అవుతారన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ కర్నూలు జిల్లా మొత్తం ఈ సంవత్సరం సరైన వర్షాలు లేక పంటలు లేక కరువు తో విద్యార్థుల తల్లిదండ్రులు అల్లాడిపోతున్నారని, అందుకోసం అన్ని రకాల ఫీజులు రద్దుచేసి కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు స్కాలర్షిప్ కింద రూ. 10వేలు ఇవ్వాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా ఉపాధ్యక్షులు సాయి, శ్రీను, రవి, సాయి, కార్యదర్శి విజయ్ సంయుక్త జిల్లా సభ్యులు అమర్, మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న డిసిసి అధ్యక్షులు బాబురావు

కాంగ్రెస్ పార్టీ సంబరాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడంతో ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు కె. బాబురావు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన ముగిసిందన్నారు. తెలంగాణ ప్రజల కల నెరవేరబోతుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలన్నీ అమలు చేస్తుందన్నారు. రాష్ట్రకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు డి.బతుకన్న, జిల్లా అధ్యక్షులు పోతుల శేఖర్, సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్.ప్రమీల, జిల్లా సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు ఎ. సుజాత, డిసిసి కార్యదర్శులు రియాజ్ ,ఎజాస్,లాజరస్‌లు పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్ : నంద్యాల జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మి నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో అమ్మ హాస్పిటల్ సర్కిల్‌లో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలను నిర్వహించారు. నంద్యాల జిల్లా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దికేర : మద్దికేర మండలం మదనంతపురంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బానసంచా పేల్చి మిఠాయిలు పంచారు. వార్డ్ మెంబర్ పుష్పావతి, రామచంద్ర, శ్రీనివాసులు, రామాంజ నేయులు, శివయ్య, సోమాజి, మాజీ ఎంపిటిసి ఎల్లప్ప పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ పరిశీలన

ప్రజాశక్తి -సి బెళగల్ : సి బెళగల్ మండలంలో ఈ నెల 2,3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై తహసీల్దార్ శేషఫణి ఆదివారం పరిశీలన చేశారు. ఆదివారం 49 కేంద్రాలను తనిఖీ చేసి ఫారం –6 కు 174, ఫారం –7 కు 31, ఫారం –8 కు 47 ఇలా 259 చేరుకున్నట్లు తెలిపారు. ఈ నెల 9 కంతా మండలంలో ఓటరు ప్రక్షాళన క్షేత్రస్థాయిలో చేపట్టాలన్నారు.

విలువిద్య మన దేశ ప్రాచీన క్రీడ

సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జాతీయస్థాయి ఆర్చరీ క్రీడా పోటీలకు రాష్ట్ర నుంచి ప్రాతినిధ్యం వహించే నలుగురు క్రీడాకారులలో కర్నూలు నగరానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపిక కావడం అభినందనీయమని సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఈనెల 10 నుంచి 12వరకు అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన వెన్నెల, అలెక్స్ మ్యాథ్యులను డాక్టర్ శంకర్ శర్మ అభినందించారు. ఈ సందర్భంగా వారికి విల్లును బహుకరించారు. జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య తదితరులు పాల్గొన్నారు. సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ విలువిద్య మన దేశ ప్రాచీన సాంప్రదాయ క్రీడా అని చెప్పారు. విలువిద్య క్రీడలో సాధన చేయడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి చదువులోనూ రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. మహాభారత పురాణంలో కూడా అర్జునుడు విల్లుఎక్కు పెట్టినప్పుడు కేవలం తాను గురిపెట్టిన పక్షి యొక్క కన్ను తప్ప మరి ఏమి కనిపించడం లేదని చెబుతాడని, దీన్ని బట్టి చూస్తే విలువిద్య క్రీడా ఏకాగ్రతకు ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించేందుకు ముందుకు రావాలని చెప్పారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి చదువులోనూ రాణిస్తారని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు కర్నూలు పేరును దేశచిత్రపటంలో నిలిపేలా చేశారని చెప్పారు. అహ్మదాబాద్ జాతీయస్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు విజయంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కర్నూలు నగరంలో క్రీడల అభివృద్ధికి తన సహకారం ఉంటుందన్నారు.

విద్యార్థులకు సాహిత్యంపై అవగాహన పెంచాలి

'తెలుగు సారస్వత వైభవం' సాహిత్య సంస్థ ఆవిర్భావ సభలో జి.పుల్లయ్య

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్ : విద్యార్థులకు తెలుగు సాహిత్యం పట్ల అవగాహన పెంచాలని రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య సూచించారు. కర్నూలు పింగళి సూరన తెలుగు తోటలో ఆదివారం 'తెలుగు సారస్వత వైభవం' అనే కొత్త సాహిత్య సంస్థ ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఈ సంస్థను అధ్యక్షులు గౌ రెడ్డి హరిచంద్ర రెడ్డి. ప్రధాన కార్యదర్శిగా బురుజు రామకృష్ణారెడ్డి ఏర్పాటు చేశారు. సంస్థ ప్రకటన పత్రాన్నిపత్రికల ముందు ఆవిష్కరించారు. జి.పుల్లయ్య మాట్లాడుతూ సాహిత్య అంశాలు విద్యార్థుల్లోకి వెళ్లాలని, వాళ్ళ మనసుల్లో చక్కటి సంస్కృతి సంస్కారాలను వృద్ధి చెందాలని అన్నారు. యువత తెలుగు సాహిత్యంలోని అనేక ఉపదేశాత్మక అంశాలను విన్నట్లయితే జాతి భవిష్యత్తును అభివృద్ధిలోకి నడిపిస్తారని తెలిపారు. తెలుగు సారస్వత వైభవం అధ్యక్షులు మాట్లాడుతూ తెలుగు వాళ్లకు ఉన్న సాహిత్య సంపద గొప్పదని దానిని నలుగురికి పంచటం కోసమే సంస్థ ఏర్పాటు చేశామన్నారు. తమ సంస్థ విద్యార్థులకు సాహిత్య కార్యక్రమాలను అందించడమే కాకుండా వివిధ పోటీలు నిర్వహించి ప్రోత్సహింస్తుందని బురుజు రామకష్ణారెడ్డి కార్యదర్శి నివేదికలో తెలిపారు. ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ బి.రామచంద్రనాయుడు మాట్లాడుతూ తెలుగు సారస్వత వైభవం సంస్థ సాహిత్య సేవా కార్యక్రమాలకు నడుం కట్టడం సంతోషమన్నారు. ముఖ్య వక్త ఇనాయతుల్లా మాట్లాడుతూ భారత, భాగవత రామాయణాలు, నేటి ఆధునిక సాహిత్యం దాకా సమకాలంలో వచ్చినగొప్ప సందేశాత్మకమైన రచనలను అందులోని సారాన్ని వివరించారు. జెఎస్ ఆర్‌కెశర్మ, కురాడి చంద్రశేఖర్ కల్కూర తెలుగు భాష సాహిత్యాలను ప్రతి ఒక్కరు విశేషంగా వినాలని, చదవాలని, రాయాలని అన్నారు. తెలుగు సారస్వత వైభవం ఉపాధ్యక్షులు డాక్టర్ దండేబోయిన పార్వతీదేవి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. శ్రీకారం సుబ్బలక్ష్మి , గజల్ గాయకుడు మహమ్మద్‌మియా, ఆచార్య హనుమంతప్ప, అజీజ్, డాక్టర్ హరికిషన్, ఎం.లక్ష్మయ్య, ఎలమర్తి రమ ణయ్య, సూర్యశ్రీ, రాణి లీలావతి, రంగారెడ్డి, గంగిరెడ్డి పుల్ల రామాంజనేయులు, సాహిత్య ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను సత్కరించారు.

'తెలుగు సారస్వత వైభవం' సంస్థ ప్రకటన పత్రాన్ని విడుదల చేస్తున్న అతిథులు

ఘనంగా బెస్తల కార్తీక వనభోజనం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

బెస్తల కార్తీక వనభోజన కార్యక్రమం ఆదివారం ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్యకారుల సంక్షేమ సంఘం (తెలుగు–బెస్త – గంగపుత్ర) కర్నూలు వారి ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలోనే బెస్తకమ్యూనిటి హాల్, టి.శేషన్ననగర్, పెద్దపాడు రోడ్‌లో ఘనంగా నిర్వహించారు. కార్తీక వనభోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎపి మత్స్యశాఖ మంత్రివర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హఫీజ్‌ఖాన్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, తెలుగు అనిల్ కుమార్, పుల్లమ్మ కార్పొరేటర్లు, వైసిపి ముఖ్య నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రికి, హఫీజ్‌ఖాన్‌కు గజమాలతో సత్కారం

ఇవిసిఆర్ చలానాలను రద్దు చేయాలి

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్ : ఇవిసిఆర్ చలానాలు రద్దు చేసి రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.విజయ రామాంజనేయులు, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి పి .మెహమూద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని జమ్మిచెట్టు దగ్గర ఆటో యూనియన్ అధ్యక్షుడు రవి అధ్యక్షతన ఆటో స్టాండ్ జెండా ఆవిష్కరించారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం. విజయ రామాంజనేయులు ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. మెహమూద్, నగర కమిటీ నాయకులు డి.కుమార్ పాల్గొన్నారు. నాగరాజు, ఇబ్రహీం జెండావిష్కరణ చేశారు. విజయ రామాంజనేయులు, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి మెహమూద్ మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం వివిధ రకాల అర్‌టిఒ పోలీస్ చలానాలతో పాటు, డీజిల్, పెట్రోల్ రెట్లు ,ఇన్సూరెన్స్ రెట్లు, టోల్ గేట్ వసూలు పేరుతో వేధిస్తున్నాయన్నారు. ఈ ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ తీసుకొచ్చేటప్పుడు రవాణా రంగ కార్మికులకు, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహిం చాలని ప్రభుత్వానికి కొంచెం కూడా ఇంకిత జ్ఞానం లేకుండా పోయిం దన్నారు. రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించాలని కోరారు. ఆటో యూనియన్ నాయకులు వెంకటస్వామి, నాగరాజు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నాం : ఎమ్మెల్యే

పట్టాల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- ఆదోనిరూరల్

రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వమని ఆదోని శాసనసభ్యులు వై.సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆదోని పట్టణం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని సిల్వర్ జూబ్లీ హాల్ నందు అసైన్డ్మెంట్ వ్యవసాయ భూముల పట్టాలు,ఇనాం,ఎల్.పి.ఎస్ రుణ విముక్తి పత్రాలు వ్యవసాయ స్వేచ్ఛ సంపూర్ణ భూమి హక్కుల పత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అధిక ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందని పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా ద్వార 13 వేల రూపాయలు,రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు నాణ్యతమైన విత్తనాలు ఎరువులు అనుకోని పరిస్థితుల్లో పంట నష్టం వాటిల్లితే పంట నష్ట భీమ ద్వారా రైతులకు పరిహారం అందజేస్తోందన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి అవసరమైన వైయస్సార్ యంత్ర సేవ ద్వారా వరికోత మిషన్లు, ట్రాక్టర్లు, వ్యవసాయానికి అవసరమైన యంత్రాలను సబ్సిడీ ద్వారా రైతులకు అందజేస్తోందన్నారు. రైతులకు పంట పెట్టుబడి దగ్గర నుంచి అనేక సంక్షేమ ఫలాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందజేస్తున్నారన్నారు. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో దేశానికే ఆదర్శం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని పేర్కొన్నారు. ఆధునిక టెక్నాలజీతో భూము లను వేగవంతంగా సర్వేలు చేయడం,జగనన్న భుహక్కు భూ రక్ష రీ సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేసి రైతుల భూములను డిజిటలైజేషన్ చేసి భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చేపట్టడం జరిగిందన్నారు. ఈ విధంగా రెవెన్యూ శాఖలో అనేకమైన విప్లవాత్మక మార్పులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిం దన్నారు. అనంతరం రైతులకు రుణ విముక్తి పత్రాలు, సంపూర్ణ భూహక్కు పత్రాలను సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ రజనీకాంత్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించడం లేదని అధికారులప్లై ఎమ్మెల్సీ ఆగ్రహం

పట్టణంలో స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని సిల్వర్ జూబ్లీ హాల్, అసైన్డ్మెంట్, సంపూర్ణ భూమి హక్కుల పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ప్రోటాకాల్‌ను అధికారులు పాటించలేదని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యానర్లపై ఫోటోలు వేయకపోవడం రెవెన్యూ అధికారులపై విరుచుకుపడ్డారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామంలో ప్రజాప్రతినిధులకు,కనీసం సర్పంచులకు కూడా సమాచారం లేకుండా ప్రభుత్వ కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని సర్పంచులు నిలదీశారు. మరోపక్క విలేకరులకు కూడా సమాచారం లేకుండా ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిం చడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రెవెన్యూ అధికారు లపై జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో తాహసిల్దార్ వెంకటలక్ష్మి సమాధానం ఇవ్వలేక నీళ్లు నమ్మినారు. తాహసిల్దార్ ఒక వర్గానికి చెందిన నాయకులను మాత్రమే ప్రోత్సహిస్తున్నారని, దళిత సర్పంచులకు కించపరిచే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. వేదికపై ఉన్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి జోక్యం చేసుకొని ఇరువురికి సర్ది చెప్పడంతోఉద్రిక్తత సద్దుమణిగింది.

కాంగ్రెస్ నేతల సంబరాలు

కౌతాళంలో ఆరిఫ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో నియోజకవర్గం ఇంచార్జ్ దేవిశెట్టి ప్రకాష్, జిల్లా మైనారిటీ చైర్మన్ ఎంఎండి నూర్ ఆధ్వర్యంలో ఆదివారం ఆదోనిలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతో విసుగు చెందిన ప్రజలు, యువత, రైతులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. కర్ణాటక, తెలంగాణ గాలి ఆంధ్రప్రదేశ్‌లోనూ వీస్తుందన్నారు. **కౌతాళం :** కౌతాళంలో రేవంత్ రెడ్డి అభిమానులు ఆరిఫ్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి బాణసంచాపేల్చారు. ఆరిఫ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ఘన విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో మంచి పరిపాలన అందించాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం అభిమానులు నాయకులు నరసింహస్వామి, సీనియర్ నాయకులు నీలకంఠ రెడ్డి, మైనారిటీ కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, రామంజి,అద్దాల శ్రీరామ్,ఉమేష్,ముక్తార్,మహమ్మద్ దానిఫ్, వలి, అభిమానులు సంబరాలు పాల్గొన్నారు. **దేవనకొండ :** దేవనకొండ బస్టాండ్, అయ్యప్ప స్వామి దేవాలయ ముందు టాపాసులు పేల్చి మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహేంద్ర నాయుడు మట్లడుతూ తెలంగాణ ఎన్నికల ఫలితాల ప్రభావం ఇతర రాష్ట్రాల్లోనూ ఉంటాదన్నారు. కాంగ్రెస్ మండల అద్యక్షులు శ్రీనివాసులు, మండల కార్యదర్శి పరమేష్ ,సీనియర్ నాయకులు ఖాసీం, దస్తగిరి, వెంకప్ప, వేంకటెష్, రాజు, పరమేష్, ఉపి.రవి, సోము, సింహం,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కు పట్టిన గతే వైసిపికి : బండే గురు

ప్రజాశక్తి - నందవరం

తెలంగాణ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పట్టిన గతే వైసిపికీ పడుతుందని టిడిపి సీనియర్ నాయకులు వర బండే గురుస్వామి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుంబిక ముగించిందని, 2024లో తెలంగాణలో జరిగిన మాదిరే ఎపిలో అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందన్నారు. వైసిపి నాయకులు అధికారం మదంతో ఇష్టానుసారంగాపై చంద్రబాబు, ఆయన కుటుంబంపై అసభ్యకరంగా మాట్లాడుతున్నారని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. ఎవరైనా సరే ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ, ప్రజా నాయకులను టార్గెట్ చేసి పరిపాలన సాగిస్తే ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. ఎపిలో రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన సంయుక్తంగా పోటీ చేసి 100కు పైగా ఎమ్మెల్యే సీట్లు గెలిచి, అధికారం కైవసం చేసుకుని సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి : రైతు సంఘం

గోడపత్రికలను విడుదల చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆలూరు

ఈనెల 15,16,17వ తేదీలలో జరిగే ఏఐకెఎస్ ఆల్ ఇండియా రైతు కౌన్సిల్ సమావేశాలను, భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ కోరారు. ఆదివారం ఆలూరు జ్యోతిబసు భవన్‌లో గోడ పత్రికలను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలను పరిష్కరించకుండా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అధికోంట్లకు పెంచి నడ్డివిరుస్తు ,వాతా వరణ మార్పులతో పంటలు పండక,వచ్చిన కాస్తో కూస్తో పంటకు గిట్టు బాటు ధరలు లేక,బోరులకు మీటర్లు బిగిస్తూన్నా ప్రభుత్వాల గుదిబండను రైతు మీదవేసి నాశనం చేస్తున్న ప్రభుత్వాలకు పోరాటాలతోనే సమాధానం చెప్పాలన్నారు. అందులో భాగంగానే అఖిలభారత రైతు సంఘం కౌన్సిల్ సమావేశాలు కర్నూలు నగరంలో జరగబోతు న్నాయని ఈ సభలు జరగడం ద్వారా వెనుకబడిన కర్నూలు జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదప డుతుందని తెలిపారు. సభల విజయవంతం కోసం కార్మిక వర్గం విరాళాలు ఇచ్చి సభలు, సమావేశాలను జయప్రదం చేయాలన్నారు. రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్న,సిఐటియు నాయకులు కెపి. నారాయణ స్వామి,షాకీర్,క్రిష్ణ, డివైఎఫ్ఐ నాయకులు మైన,గోవర్ధన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి శివలక్ష్మి

ఆశాలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆశ వర్కర్ల వేతనాలు రూ.26 వేలు పెంచాలని సిఐటియు తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు సి గోవిందు, బి రాముడు, ఏపీ ఆశా వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షురాలు బి శివలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సుందర భవన్లో ఆశ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర తదితర సమయాల్లో ఆశ వర్కర్లకు కనీసం వేతనం రూ.26 వేలు ఇస్తామని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం వారసత్వ ఉద్యోగం కల్పించాలని తదితర డిమాండ్లతో ఈనెల 11, 12వ తేదీల్లో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తు న్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కే లింగమ్మ, మంజుల, నరసమ్మ, రామేశ్వరి, లక్ష్మీ, రేణుక, అరుణ, మాబ్బి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి : జడ్పీటిసి

బాధితునికి సాయం అందజేస్తున్న జడ్పీటిసి

ప్రజాశక్తి-ఆలూరు

అవిటితనంతో అధైర్యపడకుండా ఆత్మస్థైర్యంతో సమస్యలను ఎదుర్కో వాలని ఉమ్మడి జిల్లాల పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షుడు, చిప్పగిరి జడ్పీటిసి విరుపాక్షి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆలూరు జూనియర్ కళాశాల ఆడిటోరియంలో వికలాంగుల సంఘం ఆలూరు తాలుకా నాయకులు బి. రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. వికలాంగుల ఫించన్ రూ.3వేలు చేసిన ఘనత దేశంలో ఒక్క సిఎం జగనన్నకే చెందుతుం దని తెలిపారు. అనంతరం దసరా పండుగ రోజున దేవరగట్టులో చెట్టు విరిగిన ప్రమాదంలో కాళ్లు విరిగిన బాధితుడు కమ్మరచేడు పెద్దయ్యకు 10వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఆలూరు ఎంపిపి తనయుడు వీరేష్,గాదిలింగప్ప పాల్గొన్నారు.

వాల్మీకి వారసులుగా మంచి మార్గంలో నడవాలి

వాల్మీకి ప్రముఖులకు జ్ఞాపకాలు సన్మానం చేసిన భోజన సమితి బృందం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వాల్మీకి వారసులుగా మంచి మార్గంలో నడవాలని కర్నూలు మెడికల్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని ప్రసాద్, డిఎస్పీ వెంకటరామయ్య, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు జయరామ్, రిటైర్డ్ ట్రెజరీ అధికారి జ్ఞానేశ్వరమ్మలు పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక వీవర్స్ కాలనీలోని గ్లోబల్ స్కూల్ అవరణలో వాల్మీకి వన భోజన సేవా సమితి అధ్వర్యంలో వాల్మీకి కుటుంబ సభ్యులు సంతోషంగా వన భోజనాలు జరుపుకున్నారు. ముందుగా ర్యాలీగా వెళ్లి శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పిల్లలు ఆటల పాటలతో సందడి చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. వన భోజనాలకు విచ్చేసిన డాక్టర్ గిడ్డయ్య, డాక్టర్ నరేష్, కుబేర స్వామి, కర్నూలు రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ కృష్ణ, పల్లేపాడు ముత్తు రెడ్డి,ఎమ్మిగనూరు వాల్మీకి వన భోజన సమితి నిర్వాహకులు విజిఆర్ కొండయ్య, బీఆర్కే రామకృష్ణ, కృష్ణమూర్తి, తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులు రాజకీయ, సామాజిక, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అలాగే ఎస్టి రిజర్వేషన్ కల్పించే పార్టీలకే ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు తిమ్మా రెడ్డి, రామన్న,ముక్కన్న ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని వాల్మీకి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కురువ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజనం

వనభోజన కార్యక్రమంలో నేతలు

ప్రజాశక్తి - మంత్రాలయం

కార్తీక మాసం సందర్భంగా కనకదాస కురువ సంఘం ఆధ్వర్యంలో వన భోజనం కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం స్థానిక కనకదాస సంఘం నేతలు వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, కురువ మల్లి కార్జున, చెట్నేహళ్లి గ్రామ ఉపసర్పంచ్ వీరనాగప్ప ఆధ్వర్యంలో వన భోజనం చేపట్టారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర సర్కిల్ మీదుగా గోశాల సమీపంలో ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి 48 అడుగుల శిలా విగ్రహం వరకు వరకు కలశాలతో ఉరేగింపు నిర్వహించారు. అంతకు ముందు అబోడే హోటల్ ముందు కనకదాసుల విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కురువ కులస్థులతో పాటు గంగపుత్ర సంఘం అధ్యక్షులు శాంతయ్య, మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచి హోటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, మాజీ ఉప గోర్కల్ క్రిష్ణ స్వామి, నాయకులు జనార్ధన్ రెడ్డి, ఆడిట్ శంకర్ స్వామి, వీరారెడ్డి, లింగప్ప, రాఘవేంద్ర, బసవరాజు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై నిరంతర పోరాటాలు : యుటిఎఫ్

అభివాదం చేసిన యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

సీపీఎస్ రద్దు, ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ నిరంతర పోరా టాలు చేస్తోందని యుటిఎఫ్ నాయకులు అన్నారు. ఆదివారం ఆదోనిలోని యుటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదోని పట్టణ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా జిజె సునీల్ రాజ్, గిరి బాబు, అధ్యక్షులుగా ఎస్ జహంగీర్ బాష, ప్రధాన కార్యదర్శిగా జగన్మోహన్ రావు, ఆర్థిక కార్యదర్శిగా ఎం మహేష్, సహధ్యక్షులుగా ఎస్ రుషి కేశవ్, ఎస్ పరిమళ, పట్టణ కార్యదర్శులుగా ఎస్ ఫయాజుద్దీన్, ఎండీ ఆయుబ్, హెచ్ రంగన్న, జిజె ఒబేదూర్, జీ భాగ్యరేఖ, సి నజీర్, నర్సయ్య, ప్రవీణ, జి సుజాత, సి హనుమంతు, విష్ణువర్ధన్ రెడ్డి ఇమ్రాన్, జియావుద్దీన్, సల్మాన్ రాజ్, సుధాకర్, సులోచనమ్మ, ఇందిరా ప్రియాంక, రోజ్ మేరీ, జిల్లా కౌన్సిలర్స్‌గా ఎం మల్లికార్జున, రూహుల్ అమీన్, అమానుల్లా, జయప్రద, సుబేదమ్మ, మహిళా విభాగం కన్వీనర్‌గా కె సుశీలమ్మ, అకాడమిక్ విభాగం కన్వీనర్‌గా ఎం సాధిక్, సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్‌గా ఎస్ నాగేష్, సిపిఎస్ కమిటీ సభ్యులుగా చక్రపాణి, బాల చంద్రుడు బ్రహ్మానంద రెడ్డి, ఎస్ శ్రీనివాసులు, సాంస్కృతిక విభాగం కన్వీనర్ జి శకుంతల, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం నూర్ బాషలను ఎన్నుకున్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో 'వైష్ణవి' ప్రభంజనం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని వైష్ణవి డిగ్రీ కళాశాల నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో వైష్ణవి విద్యార్థులు చక్కని ప్రతిభను చాటారని వైష్ణవి కళాశాల చైర్మన్ జిడి లింగప్ప, కరస్పాండెంట్ సత్య సిరి, అకాడమీ కరస్పాండెంట్ జి విష్ణు ప్రభు పేర్కొన్నారు. ఆదివారం ప్రతిభ చాటిన విద్యార్థులను యాజమాన్య బృందం అధ్యాపక బృందం అభినందించారు. కళాశాలకు చెందిన బిజెడ్‌సి విద్యార్థిని ఏ నవీన 9.44, ఎస్ వాణి 9.27, సి నందిని 9.21, తదితర విద్యార్థులు టాపర్స్‌గా నిలిచారు. ఈ స్ఫూర్తితో మరిన్ని మార్కులు తీసుకురావడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైష్ణవి కళాశాల కోఆర్డినేటర్ రబింద్ర నాయక్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మధుబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్త కనకదాసు జయంతి

ప్రజాశక్తి - హాలహర్వి

హాలహర్వి మండల కేంద్రంలో మాదాసి కురువ ఆధ్వర్యంలో భక్త కనకదాసు జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. హాలహర్వి మండల కేంద్రంలో కురువ గర్జన యూత్ ఆధ్వర్యంలో 536వ జయంతిని అటాహసంగ జరుపుకున్నారు. జయంతి సందర్భంగా కనకదాస విగ్రహాని చిత్రపటానికి ఊరేగింపు ర్యాలీగా నిర్వహించారు. ముఖ్య అతిధులు బీసీవై పార్టీ మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు.

నవోదయలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

జవహర్ నవోదయ విద్యాలయ బనవాసిలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో పాటు స్పిక్ మకెయ్ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా స్పిక్ మకెయ్ కార్యక్రమంలో డాక్టర్ మంద అనంతకృష్ణ తన వేణు గానంతో విద్యార్థులను అలరించారు. తరువాత పూర్వ విద్యార్థులు తమ బాల్యాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఇ. పద్మావతి మాట్లాడుతూ విద్యాలయ అభివృద్ధిలో సహపడుతున్న పూర్వ విద్యార్థుల సహకారం ముమ్ముందు కొనసాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ లో విద్యాలయ వైస్-ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పిటిసి మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

నా పాస్‌పోర్ట్ పోయింది

నేను షేక్ షమీమ్ బేగం, భర్త : కె.నూరుద్దీన్, ఇ.నెం. 41/505-ఎ, కొత్తపేట, కర్నూలు-518004. నా పాస్‌పోర్ట్ నెం. A355813, జారీ చేసిన తేదీ : 16-02-1996 అక్టోబరు, 2009లో నీటి వరద ప్రభావంలో కోల్పోయింది. కర్నూలులో ఎవ్వరికైనా దొరికిన వారు ఈ సెల్ నెం. 9703961936 కాల్‌చేసి ఇవ్వగలరు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 145/2022.
Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer ... Disputant
AND
M. VINITH & Others
1. M.Vinith, S/o.M.Samul, Hindu aged about 29 years. Process Associate Genpact India Pvt Ltd. H.No: 21/2/c, D.S.P Bangla, E.S.I Hospetail, Adoni, Kurnool (Dt).
2. P.Haveela James S/o. M.Samuel Cristian, aged about 56 years. Staff Nures In ESI Dispensary In Adoni. H.No: 21/2/C, D.S.P, Bangla, ESI Hospital Road, Adoni, Kurnool (dt).
3. M.Samuel S/o. M.Prakash Rao Hindu aged about 54 Years. Mechonic In A.P.S.R.T.C, At Adoni H.No. 21/2-C, D.S.P Bangla, Adoni, Kurnool(Dt).
4. M.Krishna Kumar S/o M. Venkateshulu, Hindu aged about 32 years. Pharamacist Gread-2, at E.S.I, Dispensary, Adoni. H.No : 12/88, Chakali Street, Yemmiganur, Near Shakthi Temple, At Adoni, Kurnool (Dt).
... OPPONENTS
NOTICE TO OPPONENTS No. 1 TO 4
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 90/2023.
Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer ... Disputant
And
S. Ramakrishna, and others.
1. S.Ramakrishna, S/o.S.Basavaraj, Hindu Aged about 45years, Occ: Supplier Business Residing at. H.No. 17/837/52-2, Kranthi Nagar, Adoni, Kurnool (Dt).
2. B.Seetharam Singh, S/o. Hanuman Singh, Hindu Aged about 48years, Occ: Driver APSRTC Bus Depot, Adoni, Residing at. H.No : 3/34, B.C Colony, Dodaganda, Aspari Kurnool (Dt)
3. B. Gurunath, S/o B. Vasanthappa, Hindu Aged about 47years, Occ: Conductor, APSRTC Bus Depot, Adoni, Residing at. H.No: 21/405/1-1, APSRTC Colony, Adoni, Kurnool (Dt).
4. B. Maheshwarappa, S/o B. Sharabanna, Hindu Aged about 44years, Occ: Conductor APSRTC Bus Depot, Adoni, Residing at. H.No: 4/194, Gowlipet, Near Ganesh Circle Adoni, Kurnool (Dt).
... OPPONENTS
NOTICE TO OPPONENTS No. 1 TO 4
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No.91/2023.
Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer **.... Disputant**
And
S. Ramakrishna, and others.
1. S. Ramakrishna, S/o S. Basavaraj, Hindu Aged about 44years, Occ: Proprietor in Bajarang Suppliers, Residing at. H.No. 17/837/52-2, Kranthi Nagar, Adoni, kurnool (Dt).
2. A. Mallikarjunaiah, S/o A.Ramudu,Hindu Aged about 55years,Occ: Working as Linemen APSPDCL, E.E.Office, Adoni, Residing at. H.No : 6/113, Maddikera, Kurnool(Dt)
3. S. Eranna, S/o P.S. Basavaraj, Hindu Aged about 42years, Occ: Working as Surveyor, O/o Major Irrigation Dept, Allagadda, Residing at. H.No : 17/235-2 B, Kranthi Nagar, Adoni, Kurnool (Dt).
4. B. Seetaram Singh, S/o B. Hanuman Singh, Hindu Aged about 48 years, Occ: Working as Driver APSRTC Depot Adoni. Residing at.H.No:3/34,B.C.Colony,Dodaganda,Aspari, Kurnool (Dt).
... OPPONENTS
NOTICE TO OPPONENTS No. 1 TO 4
Where as the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 13-12-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 89/2023.
Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer **.... Disputant**
And
Syed Thayub Shanu, and others.
1. Syed Thayub Shanu, S/o. S. Rahiman, Muslim Aged about 32years, Occ: Mining Business, Residing at. H.No. 25-9-3-A, Kondapeta, Dhone, Kurnool (Dt). Pin -518222.
2. V.Naveena Lakshmi, W/o. M.Asad Ali Baig, Aged about 44years, Occ:S.G.Teacher, MPPS Obulapuram,Guntakal,Residing at.H.No:9/1989,Near HOREB Church, Gooty, Ananthapur (Dt).
3. R.Gangadhar Naik, S/o.Nagesh Naik,Hindu Aged about 38years, Occ:Trackman,S.C.Rly Guntakal,Residing at. H.No :5-96-5-1, Railway Station Road, Dhone, Kurnool (Dt).
4. B.Radha Krishna, S/o. Ramachandrappa,Hindu Aged about 36years, Occ: Mechanical S.C.Rly, Guntakal, Residing at. H.No : 24-262, Konda peta, Dhone, Kurnool (Dt).
5. Syed Rahiman, S/o.Dawood, Muslim Aged about 64years, Occ:Pensioner, Residing at. H.No. 25-9-3-A, Kondapeta, Dhone, Kurnool (Dt). Pin -518222.
... OPPONENTS
NOTICE TO OPPONENTS No. 1 TO 5
Where as the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 13-12-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 226/2021.
Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer . **... Disputant**
And
N. NARESH KUMAR & Others **...OPPONENTS**
1. N.Naresh kumar S/o.N.Venkateswarlu Hindu, aged about 28 years Bussiness Cloth shop Skanda shopping Mall Kurnool H.No:36/36/19 Chittari street OneTown Kurnool.
2. N.Venkateswarlu S/o.N.Beesanna Hindu, aged about 56 years, Lab Techinician Medical College KURNOOL .H.No:36/36/19 Chittari street OneTown Kurnool.
3. N.Venkata Ramana S/o.N.Venkateswarlu Hindu, aged about 34 years Doctor Malla Reddy Hospital Panjagutta Hyderabad H.No:36/36/19 Chittari street OneTown Kurnool.
4. N.Madanna S/o .N.Daniyelu Hindu aged about 43 years,Lab Asst ZPH SCHOOL . SAKUNALA(V) Oravakal (M) H.No:40/679 DHARMA PETA KURNOOL.
5. N.Lakshmi Devamma W/o N.Venkateswarlu Hindu, aged about 56 years PH Worker Health Section Municipal Office Kurnool H.No:36/36/19 Chittari street OneTown Kurnool.
NOTICE TO OPPONENTS No. 1 TO 5
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 116/2016.
Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer **.... Disputant**
And
N. NARESH KUMAR & Others **... OPPONENTS**
1. K.Paul Rufusraj,S/O.K.Devasahayam,Hindu,aged about 33 years,Kapil Chit Agent,Resident of,H.No.44-1,Coles Compound,Kurnool.
2. N.Srinivasulu,S/o.N.Madanna,Hindu,aged about 42 years,SGT Teacher,Resident of,H.No.20/45,TBP Quarters,Adoni.
3. V.Mahesh,S/o.V.Sekhar,Hindu,aged about 33 years,Kapil Chit Fund,Business Manager,Resident of,H.No.83-27-40,Shareff Nagar,B-Camp,Kurnool.
4. Y.Rama Rao,S/o.Y.Bakka Rao,Hindu,aged about 40 years,Kapil Chits(Hyd)Pvt. Ltd.D.No.40/319-A,1st Ffloor,RMK Plaza,Opp.Z.P,Kurnool.
5. G.Praveen Kumar,S/o.G.Santha Kumar,Hindu,aged about 34 years,Accounts Officer,Kapil Chits(Hyd)Pvt.Ltd.D.No.40/319-A,1st Ffloor,RMK Plaza,Opp.Z.P, Kurnool.
NOTICE TO OPPONENTS No. 1 TO 5
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 88/2023.
Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer **....Disputant**
And
M.Chaithanya , and others.
1. M.Chaithanya , D/o.M.Rathanga Pani Reddy,Hindu Aged about 35years, Residing at. H.No. 2-3-74-1,Bhavani Nagar, Gadwal , Jogulamba Gadwal (Dt).
2. K.Gurunath Reddy, S/o. Ananth Reddy, Hindu Aged about 37years, Residing at. H.No : 3-45 Maddur (Mdl), Pallerla, Mahaboob Nagar (Dt).
3. R.Prasanth, S/o.Seshulu, Hindu Aged about 30years, Residing at. H.No : 205, P.V. Complex, Gayatri Estae, KURNOOL .
4. G.Dhanunjaya Goud, S/o.Yadagiri Goud, Hindu Aged about 24years, Residing at. H.No : 205, P.V. Complex, Gayatri Estae, KURNOOL.
... OPPONENTS
NOTICE TO OPPONENTS No. 1 TO 4
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 23/2020.
Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer **....Disputant**
And
B.VENKATA SUBBAIAH & Others
1. B.Venkata Subbaiah, S/o. B.Subbaiah.Retaired Panchayath secretary, Mandala Parishadh, Gospadu. H.No:-28/852/2AB, Opp C.P.M Office, Noonepalli, Nandyal, Kurnool(Dt).
2. G.Narayana, S/o. G.Chinna Subbaiah. H.No:-4/216, Near Sai Baba Temple, Julepalle, Gospadu, Kurnool(Dt).
3. B.Venkata Ramana, S/o. B.Venkata Subbaiah. H.No:-28/832/2AB, Opp C.P.M Office, Noonepalli, Nandyal, Kurnool(Dt).
4. S.Murali Kumar, S/o. S.Subbarayudu. H.No:-1-62, Julepalle, Gospadu, Kurnool(Dt).
... OPPONENTS
NOTICE TO OPPONENTS No. 1 TO 4
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

ట్రాక్టర్లలో వరిగడ్డిని తరలిస్తున్న రైతులు

నిబంధనలకు నీళ్లు

- ఇష్టారాజ్యంగా ప్రయివేటు పాఠశాలల నిర్వహణ
- కన్నెత్తి చూడని అధికారులు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

నాలుగు ఇరికిరుకు గదులు, భవనాల్లో తరగతులు... ఇదీ చాలా ప్రయివేట్ పాఠశాలల తీరు. నిబంధనలను పక్కనపెట్టి కనీసం విద్యార్థులకు మైదానం లేకుండా పాఠశాలలను అడ్డగోలుగా నడిపేస్తున్నారు. వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులు పైపైన తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి...

విద్యాధికారులు మాముళ్ల మత్తులో మునిగి ప్రయివేట్ పాఠశాలలకు అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నారు. ప్రయివేట్ పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా అనుమతులు ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని కాలరాస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 30 శాతం ప్రయివేట్ పాఠశాలలు కనీస నిబంధనలను పాటించడం లేదు. తరగతి గదుల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. వెలుతురు, గాలితో పాటు శుభ్రత ఉండాలి. చాలా పాఠశాలల్లో రేకుల భవనాలే తరగతి గదులుగా కొనసాగుతున్నాయి. ఎలాంటి వెలుతురు

ఉండడం లేదు. 40 శాతం ప్రయివేట్ పాఠశాలల్లో పిల్లలకు ఆడుకోవడానికి కూడా మైదానం లేదు. అనుమతుల సమయంలో విద్యాశాఖ చేతివాటం వల్ల విద్యార్థులకు క్రీడా సౌకర్యాలు ఎండమావిగా మారుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలల్లో 1000 చదరపు మీటర్లు, గ్రామీణ, ఇతర ప్రాంతాల్లో 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పని సరిగా ఉండాలి. పాఠశాల పక్కా భవనంలో నిర్వహించాలి. కానీ చాలా పాఠశాలలు రేకుల షెడ్డులో నిర్వహిస్తున్నాయి.

విద్యాహక్కు చట్టం ఏం చెబుతోంది..

విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12 ప్రకారం ప్రతి ప్రయివేట్ పాఠశాల యాజామాన్యం 25 శాతం సీట్లలో ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, వార్షిక ఆదాయం రూ.60 వేలలోపు ఉన్నవారి పిల్లలకు 6 శాతం, అనాథలకు 5 శాతం సీట్లు కేటాయించి ఉచిత విద్యనందించాలి. ప్రయివేట్ పాఠశాలలు అమలు చేయకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. సెక్షన్ 13 ప్రకారం విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకునేందుకు ఎలాంటి పరీక్షలూ నిర్వహించకూడదు. కానీ కొన్ని పాఠశాలలు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తూ తల్లిదండ్రుల నుంచి డబ్బు మింగుతున్నాయి. సెక్షన్ 23 ప్రకారం డిఎడ్, బిఎడ్ పూర్తి చేసిన వారిని ఉపాధ్యాయులుగా నియమించాలి. కానీ చాలా పాఠశాలలు పది, ఇంటర్, డిగ్రీ చదివిన వారితో పాఠాలు బోధిస్తున్నాయి. ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ నిబంధనలను పాటించకుండా దోపిడీకి పాల్పడుతున్నా, ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప, వారిపై చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. విద్యాధికారులు పర్యవేక్షణను గాలికొదిలేయడంతో ప్రయివేట్ యాజమాన్యాలు, కార్పొరేట్ బడులు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయి.

వరి గడ్డికి భలే గిరాకీ

- ట్రాక్టర్ వరి గడ్డి రూ.18 వేల నుండి రూ. 20 వేలు

ప్రజాశక్తి - బనగానపల్లె

ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు వరి పంటను తక్కువగా సాగు చేయడంతో వరిగడ్డికి భలే గిరాకీ ఏర్పడింది. ట్రాక్టర్ వరిగడ్డి రూ. 18 వేల నుండి రూ. 20 వేల ధర పలుకుతుంది. బనగానపల్లె మండలంలో ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు ఇంకిపోయి బోర్లలో నీళ్లు లేక, ఎస్ఆర్బిసి కాల్వకు ఆరుతడి పంటలకు మాత్రమే నీళ్లను ప్రభుత్వం వదలడంతో వరిని రైతులు సాగు తక్కువగా చేశారు. మండలంలోని పడమటి పల్లెల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారు. దీనికి తోడు పశువులకు మేత లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుందూ కింద, కేసీ కెనాల్ కాలువల కింద వరి సాగు చేసిన రైతుల నుండి వరిగడ్డిని పశుగ్రాసం కోసం పశువులకు రైతులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో వరిగడ్డికి గిరాకీ ఏర్పడింది.. ప్రతి రోజు 20 నుండి 30 ట్రాక్టర్లలో పశుగ్రాసం కోసం వరిగడ్డిని రైతులు కొనుగోలు చేసి తరలిస్తున్నారు. ఎకరా వరిగడ్డి రూ. 18 వేలకు కొనుగోలు చేసి ట్రాక్టర్ ద్వారా సొంత గ్రామాలకు తరలించడానికి కూలీలతో పాటు ట్రాక్టర్ బాడుగతో రూ.2 వేలు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ప్రాణానికి సమానంగా పెంచుకున్న పశువులను అమ్ముకోలేక వరిగడ్డి ఎక్కువ రేటు పెట్టి కొనుగోలు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. గతంలో వరిని కూలీలతో కోసి కట్టలు కట్టి పంటలు నూర్పు చేయడంతో గడ్డి అధికంగా పడేది. వరిగడ్డి పశువులకు దానాగా ఉపయోగపడేది. అయితే ఇటీవల యంత్రాలతో వరిని కోయడంతో గడ్డి తక్కువగా వస్తుంది. దీంతో రైతులు వరిగడ్డిని అధిక రేటు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. దీనికి తోడు రెండు సంవత్సరాల నుండి వరి పంటను సాగు చేస్తే దిగుబడి రాకపోవడం, పండిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు వరి సాగు చేయడం లేదు. అధిక విస్తీర్ణంలో వరిని సాగు చేసే సమయంలో రైతులు వరిగడ్డిని ఉచితంగా ఇచ్చేవారు. వరి సాగు తక్కువగా ఉండడంతో వరిగడ్డికి గిరాకీ ఏర్పడడంతో రైతులు ఎకరా వరిగడ్డిని రూ.8 నుండి రూ. 10 వేలకు అమ్ముతున్నారు. కరువుతో అల్లాడుతున్న రైతులకు ప్రభుత్వం పశుగ్రాసాన్ని సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

11, 12 తేదీలలో 36 గంటల ధర్నా

- జయప్రదం చేయాలి : సిఐటియు, ఆశా వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆశా కార్యకర్తలకు కనీస వేతనం, గ్రూప్ ఇన్సూరెన్స్, ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఈ నెల 11, 12వ తేదీలలో కలెక్టర్ కార్యాలయం దగ్గర జరుగు 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.యేసురత్నం ఏ.నాగరాజు, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.రమణకుమారిలు ఆశాలను కోరారు. సమస్యల పరిష్కారం కోసం 36 గంటల పాటు జరుగు ధర్నాలో పాల్గొంటున్నట్లు డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకట రమణను ఆదివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ప్రభుత్వానికి, ప్రజలకు నిత్యం సేవలు చేస్తున్నారని, ఇచ్చే రూ. 10 వేల వేతనానికి 24 గంటలు పని చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆశా కార్యకర్తల పైన పని భారం పెరిగిందని, పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఆశా కార్యకర్తలకు మొబైల్ వర్కు శిక్షణ ఇవ్వాలని, రికార్డు వర్కు లేదా ఆన్లైన్ వర్క్ ఏదైనా ఒక్కటే చేయించాలన్నారు. పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రిటైర్ అయిన తర్వాత సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ లీవ్‌తో కూడిన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఆశ కార్యకర్తలకు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల పెంచాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. ఆశా కార్యకర్తల రిక్రూట్మెంట్లో రాజకీయ జోక్యాన్ని లేకుండా చేయాలని, ఏఎన్ఎం, హెల్త్ సెక్రటరీల నియామకాల్లో ఆశా కార్యకర్తలకు వెయిటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం ఈ నెల 11, 12వ తేదీలలో కలెక్టరేట్ ఎదుట జరుగు 36 గంటల ధర్నాలో జిల్లాలోని ఆశా కార్యకర్తలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బాల వెంకట్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఒకు వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు

సంక్షోభంలో వ్యవసాయం

- ప్రభుత్వాల మెడలు వంచేలా పోరాడాలి
- 'వ్యవసాయ రంగ సంక్షోభం - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి' సదస్సులో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/క్రైం

వ్యవసాయం మీద ఆధారపడే రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు సంక్షోభంలో ఉన్నారని, వ్యవసాయాన్ని ఆధారం చేసుకుని వ్యాపారం చేస్తున్న వాళ్లు లాభాల్లో ఉన్నారని వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వాల మెడలు వంచేలా పోరాడాలన్నారు. కర్నూలు ఎంపిపి హాల్లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ అధ్యక్షతన ఆదివారం "వ్యవసాయ రంగ సంక్షోభం - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి" అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఎఐకెఎస్ అఖిల భారత ఉపాధ్యక్షులు టి.సాగర్ మాట్లాడుతూ దేశంలో ఏటా పదివేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, అవి పాలకులు చేస్తున్న హత్యలని తెలిపారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తామని ఎన్నికల ముందు మోడీ చెప్పి అధికారంలోకి వచ్చాక పట్టించు కోలేదన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించాలన్నారు. ప్రభుత్వ బ్యాంకుల నుంచి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వర రావు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని, విదేశాలకు పారిపోయే వాళ్లకు రుణాలు ఇచ్చాయని తెలిపారు. అవసరమైన నీటి వనరులు ఉన్నా వర్షం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని, ఇప్పటికీ 60 శాతం పంటలు వర్షం పైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు. ఎకరాకు కనీసం రూ.పది వేలు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని భూపేంద్ర సింగ్ కమిటీ సిఫార్సు చేసినా ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ ఈనెల 15, 16, 17 తేదీల్లో ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరగనున్న సందర్భంగా ఈ సదస్సును ఏర్పాటు చేశామన్నారు. రైతాంగాన్ని కష్టాల నుంచి బయటపడేసేందుకు హామీలు అమలు చేయాలని ప్రభుత్వాలను ప్రశ్నించడానికి ఈ ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు సంక్షోభంలోకి నెట్టివేయ బడ్డారన్నారు. గతంలో 500 రైతు సంఘాలు ఒక్కటై ప్రభుత్వాల మెడలు వంచాయని, రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలు సాగిస్తామని తెలిపారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతాలకు సాగు నీటి కోసం ప్రత్యేక బడ్జెట్ పెట్టాలని కోరినా పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి చెందిన ప్రాంతాలకే నిధులు పోతున్నాయన్నారు. పాలకుల విధానాలతోనే కరువుతో అల్లాడుతున్నా మన్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ప్రభుత్వాల ఎగుమతులు, దిగుమతుల విధానాల వల్ల రైతులకు నష్టం వాటిల్లుతోందన్నారు. రైతులు పండించిన పంటకు మార్కెట్ లేకుండా పోతోం దన్నారు. సాగు ఖర్చులు తగ్గేలా పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ పాడి, పంట రైతుల చేతుల్లో లేకుండా పోతున్నా యన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదన్నారు. విత్తన చట్టం లోపభూయిష్టంగా ఉందన్నారు. రైతులెవరూ సుభిక్షంగా లేరన్నారు. ఎంత ఎక్కువ పంట సాగు చేస్తే అంత ఎక్కువ నష్టపోతున్నా రన్నారు. పంటలకు ధరలు నిర్ణయించే కమిటీలో రైతు ప్రతినిధులు ఉండాలని, ఉపాధి హామీ నిధుల్లో 50 శాతం వ్యవసాయ రంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల ఆహ్వాన సంఘం నాయకులు ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి

మాట్లాడుతున్న ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరుతున్న వైసిపి కార్యకర్తలు

వైసిపికి మరో షాక్..

- టిడిపిలోకి 100 మైనార్టీ కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని అధికార పార్టీ వైసిపికి మరో భారీ షాక్ తగిలింది. స్థానిక ఖాల్లా వీధికి చెందిన 100 ముస్లిం మైనార్టీ కుటుంబాలు వైసిపిని వీడి ఆదివారం కట్టల రఫీక్ ఆధ్వర్యంలో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కట్టల రఫీక్ ఆధ్వర్యంలో ఎం.ఎస్ రహిమాన్, జర్మన్ రహీమాన్, ఎం.ఎస్ జైలాన్, ముర్తుజా, ఆకుల బషీర్, ముర్తుజ, ధనీఫ్, చోటు, స్వీట్ జబివుల్లా, పంచర్ షాప్ జైలాన్, గౌస్, నూరా, షఫివుల్లా, సయ్యద్ ఖాజా, గౌండ ఖాజా తదితరులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం నాడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయగా నేడు వైసిపి ప్రభుత్వం వాటిని నిలుపుదల చేసిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో మసీదుల మరమ్మతులకు, షాదీఖానా నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినప్పటికీ వాటిని పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కరిముల్లా, పట్టణ కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, పస్పుల్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం-స్పందన'

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు నేడు సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి నేడు ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

టిడిపితోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి

- శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్, మాజీ మంత్రి ఫరూక్

ప్రజాశక్తి - బనగానపల్లె

తెలుగుదేశం పార్టీ పాలనలోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, మాజీ మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బనగానపల్లె నియోజకవర్గ స్థాయి ముస్లిం మైనార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్ పాల్గొన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో ముస్లిం మైనార్టీలకు అన్యాయం జరిగిందన్నారు. దులహన్ పథకాన్ని రద్దు చేసిందని, ఎన్నికలు దగ్గరికి రావడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిబంధనలతో షాదీ ముబారక్ పథకాన్ని తెచ్చారని తెలిపారు. టిడిపి పాలనలో ముస్లింలకు రంజాన్ తోఫా, విదేశీ విద్య, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకు ఉందన్నారు. వైసిపి పాలనలో ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి పాలనలోనే ముస్లిం మైనార్టీలకు రాజకీయ గుర్తింపు, సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ముస్లిం మైనార్టీలను చైతన్య పరిచి వైసీపీ పాలనలో వాళ్లకు జరిగిన అన్యాయాన్ని వివరించి టిడిపికి ఓట్లు వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. టిడిపి పాలనలోనే రాజకీయ గుర్తింపు, ఆర్థికంగా ముస్లిం మైనార్టీలు అభివృద్ధి సాధించారని తెలిపారు. పట్టణంలో షాదిఖాన నిర్మాణానికి టిడిపి పాలనలో నిధులు మంజూరు చేయించి 80 శాతం పనులు చేస్తే 20 శాతం పనులు కూడా చేయకుండా వైసిపి నాయకులు నిలిపివేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు టిడిపి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం, పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, నాయకులు అన్వర్ సాహెబ్, అల్తాప్ హుస్సేన్, గౌండ బాబు, ఖాదర్ భాషా, అత్తార్ అన్ను, హమ్మద్ హుస్సేన్, అధిక సంఖ్యలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్

బలిజ, కాపుల అభివృద్ధికి సహకరిస్తా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అవుకు

బలిజలు, కాపుల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని బనగానపల్లె శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి తెలిపారు. ఆదివారం అవుకు పట్టణంలోని కాశీ విశ్వనాథ స్వామి ఆలయం వద్ద శ్రీ కృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, అహోబిలం శ్రీ కృష్ణదేవరాయ కాపు, బలిజ అన్నదాన సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బలిజ సంఘం పెద్దలు కలిసికట్టుగా సంఘాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు తీసుకువెళ్లడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న వారిని కూడా ఆదుకుంటూ సంఘం ముందుకెళ్లటం సంఘం సమిష్టి కృషికి నిదర్శనమన్నారు. బలిజ సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యన్నారు. కార్యక్రమంలో శెట్టి విజయ్ కుమార్, అవుకు బలిజ సంఘం అధ్యక్షుడు రామన్న, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, కృష్ణకుమార్, ఆళ్లగడ్డ బలిజ సంఘం నాయకులు గూడూరు సంజీవరాయుడు, నీలి శ్రీనివాసులు, శివ రాయల్, బండి రామచంద్రుడు, మాజీ సైనికులు నరసింహులు, జింక రామన్న, జగదీష్, కిరణ్ కుమార్ రాయల్, రమణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

నీటి అక్రమ వాడకంపై చర్యలు తీసుకోవాలి

- ఎపి రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని సింగరాజుపల్లి గంగ రేగు వాగు చెరువులో డెడ్ స్టోరేజ్‌గా ఉన్న నీటిని అక్రమంగా ఆయిల్ ఇంజన్ల ద్వారా తోడేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఎస్ స్వాములు, ఎస్ సంజీవరాయుడు, పి మహబూబ్ బాషాలు డిమాండ్ చేశారు. నీటిని అక్రమంగా తోడేస్తున్న వారిపై మైనర్ ఇరిగేషన్ అధికారులు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ సింగరాజు పల్లి గ్రామంలో గంగ రేగు వాగుపై చెరువు నిర్మించి దాదాపు 15 సంవత్సరాలు అవుతుందన్నారు. కానీ నేటికీ ఇరిగేషన్ అధికారులు ఈ చెరువును తమ ఆధీనంలోకి తీసుకోక పోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ చెరువు నిర్వహణ బాధ్యతను మైనర్ ఇరిగేషన్ అధికారులు విస్మరించారని అన్నారు. దీనివల్ల చెరువులోని నీటిని ప్రతి సంవత్సరం అక్రమంగా సుదూర ప్రాంతాలకు, పక్క గ్రామాలకు శ్రీశైలం నీటి మునక భూములకు ఆయిల్ ఇంజన్ల ద్వారా అక్రమంగా తరలించుకుపోతున్నారని మండిపడ్డారు. ఇరిగేషన్ అధికారులు మాత్రం ఎవరికీ అనుమతి ఇవ్వలేదని బుకాయిస్తున్నారని, అనుమతి ఇవ్వకపోతే నీటిని తరలించుకుపోతున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సంబంధిత ఇరిగేషన్ అధికారులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో భూగర్భ జలాలను అడుగంటకుండా పశువులకు, మనుషులకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న నాయకులు

ప్రశాంతంగా ఎన్ఎంఎం పరీక్ష

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లాలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి కె.సుధాకర్ రెడ్డి తెలిపారు. నంద్యాల జిల్లాలో 15 పరీక్షా కేంద్రలలో 3,507 మంది విద్యార్థులకు గాను 3,379 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 130 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 15 పరీక్షా కేంద్రలను సందర్శించారు. సజావుగా పరీక్షలు జరిగినట్లు డిఇఒ తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - బేతంచెర్ల : బేతంచర్ల పట్టణం రేగుమాన్ పేట నివాసి బొంత దిలీప్ కుమార్ (30) స్థానిక విశ్వాస్ లాడ్జిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. దిలీప్ కుమార్ బేతంచెర్ల అయ్యల చెరువులో గల విద్యుత్ సబ్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేనందున జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శివ శంకర్ నాయక్ తెలిపారు. మృతుడికి భార్య శిరీష, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శ్రీశైలంలో భక్తుల రద్దీ

ప్రజాశక్తి - శ్రీశైలం : కార్తీక మాసం సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. క్షేత్రంలోని భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్లను అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుండే గాక పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన భక్తులను దృష్టిలో ఉంచుకొని దేవస్థానం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను. దర్శించుకోవడానికి సుమారు మూడు గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు మంచినీరు, పాలు, బిస్కెట్లు, అల్పాహారం అందించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచు కొని ఎలాంటి అసౌక్యాలు కలగకుండా ఉండేందుకు పర్యవేక్షించేందుకు పరిపాలనా భవనంలో పని చేసే సిబ్బందికి ప్రత్యేక డ్యూటీలు కేటాయించారు. భక్తుల రద్దీకి అనుకూలంగా ప్రసాదాలను అందజేశారు. అన్నదాన మందిరంలో ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. క్షేత్ర పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

క్యూ లైన్ల గదుల్లో అల్పాహారం తీసుకుంటున్న భక్తులు

ఓటు నమోదు ధ్రువపత్రాన్ని ఓటర్లకు అందజేస్తున్న తహశీల్దార్

ముగిసిన ప్రత్యేక ఓటరు నమోదు

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల మండలంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా తహశీల్దార్ భారతి మాట్లాడారు. ఫారం-6కు 91 మంది నూతనంగా యువతీ యువకులు ఓటరు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఫారం-7కు పురుషులు 43, మహిళలు 40 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఫారం-8 మహిళలు 9, పురుషుల నుండి 15 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే కాల్వకు గండి : సిపిఎం

- కొట్టుకుపోయిన హంద్రీ నీవా కాల్వ నీటి పైపులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

అధికారుల నిర్లక్ష్యంతోనే మల్యాల దగ్గర ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి హంద్రీ నీవాకు నీటిని తరలించేందుకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కాల్వకు గండి పడి పైపులు కొట్టుకుపోయాయని సిపిఎం నాయకులు విమర్శించారు. గండిపడిన ప్రాంతాన్ని ఆదివారం సిపిఎం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి.పకీర్ సాహెబ్, టి.గోపాలకృష్ణ, నాగన్నలు మాట్లాడుతూ ముచ్చుమర్రి కాల్వ నిర్మాణం సమయంలో మల్యాల సమీపంలో బ్రిడ్జి నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఇంజనీర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మల్యాల గ్రామంలో గత 25 సంవత్సరాలలో ముచ్చుమర్రి హంద్రీ నీవా పథకాల నిర్మాణంలో గ్రామానికి చెందిన రైతు పొలాలు నీటి ముంపులోకి పోవడంతో మిగిలిన పొలాలలను రైతులు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. కాలువ నిర్మాణం సమయంలో పొలాలు వెళ్లేందుకు కాల్వపై బ్రిడ్జి నిర్మించాలని అప్పట్లో రైతులు కోరగా ఇంజనీరింగ్ అధికారులు తాత్కాలికంగా పైపులు వేసి దారి ఏర్పాటు చేశారన్నారు. ఈ దారికి ప్రతి సంవత్సరం రైతులు రూ. 2 లక్షలు ఖర్చు చేసి పొలాలకు వెళ్లేందుకు మరమ్మత్తులు చేసుకుంటున్నారని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పైప్‌లైన్ వేసిన ప్రాంతం కుంగిపోయి గండి పడడంతో రైతులు, కూలీలు, పొలాలు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గతంలో బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చిన ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం అప్పటి ఈఈ, రెడ్డి శంకర్ రెడ్డి అక్కడ ఉన్న కంకర, ఇసుక, పైపులకు సంబంధించిన మెటీరియల్స్ తరలించుకుపోయారే తప్ప బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదన్నారు. అధికారులు నిర్లక్ష్యంతో నేడు కాల్వకు వేసిన పైపు లైన్ కుంగిపోయి గండిపడడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇంజనీర్లు, అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేసి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రైతులకు సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు ఎల్ల నాయుడు, శ్రీరాములు గౌడ్, మద్దిలేటి, నాగరాజు, శ్రీనివాసులు, చాంద్ బాషా, షరీఫ్, కమల్ సాహెబ్, మౌలాలి, లక్ష్మన్న, శాలు తదితరులు పాల్గొన్నారు.

గండి పడిన కాలువను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

నేడు శిరివెళ్లలో జనసేన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - రుద్రవరం

నేడు శిరివెళ్ళ మండల కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి కోరారు. ఆదివారం ఆళ్లగడ్డలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కర్నూలు జిల్లా పార్టీ సమన్వయకర్త చింతా సురేష్ బాబు, సమన్వయకర్త మైలేరి మల్లయ్య హాజరవుతారని చెప్పారు. కావున పార్టీ శ్రేణులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

తాటి చెట్టును ఢీకొన్న కారు - ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని నరసాపురం-తిప్పారెడ్డిపల్లి గ్రామాల మధ్య తాటి చెట్టును కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు స్వల్పంగా గాయపడిన ఘటన చోటు చేసుకుంది. ఆదివారం కర్నూలుకు చెందిన కొందరు యువకులు కారులో అహోబిలం వెళ్తూ మార్గమధ్యలో నరసాపురం గ్రామ సమీపంలోకి వెళ్ళగానే కుక్క అడ్డు రావడంతో తప్పించబోయి రోడ్డు పక్కన ఉన్న తాటి చెట్టును ఢీకొట్టారు. దీంతో కారు వెనుక వైపు రెండు టైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు స్వల్పంగా గాయపడ్డారు. స్థానికులు వారిని గమనించి వెంటనే 108లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తాటి చెట్టును ఢీకొన్న కారు

పాఠశాలకు సెలవొస్తే వాచ్‌మెన్‌దే రాజ్యం

- స్నేహితులతో కలిసి తరగతి గదిలోని టీవీలో సినిమాలు, వీడియోలు చూస్తున్న వైనం

ప్రజాశక్తి - పగిడ్యాల

రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేసేందుకు ఇంట్రెక్టు ఫ్లాట్ ప్యానల్ (ఐఎఫ్‌పి) టీవీలను ఏర్పాటు చేసింది. అయితే పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నైట్ వాచ్‌మెన్‌కు పాఠశాలకు సెలవు వచ్చిందంటే ఆయనకు పండగే.. సందులో సడేమియ్య అన్న చందంగా పాఠశాల గదుల తాళం చెవిలు తీసుకున్న నైట్‌వాచ్‌మెన్ బయటి వ్యక్తులైన స్నేహితులతో కలిసి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన టీవీలలో సినిమాలు, వీడియోలు చూస్తూ ఎంజాయ్ చేస్తున్న ఘటన ఆదివారం మీడియా కంట పడింది. రాత్రి వేళలో పాఠశాల రక్షణ కోసం నైట్ వాచ్‌మెన్‌ను నియమించారు. పాఠశాల ముగిసిన అనంతరం నైట్ వాచ్‌మెన్ ఉదయం పాఠశాల ప్రారంభం వరకు తమ విధులను నిర్వహించి ప్రధాన ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చి ఇంటికి వెళ్లాలి. కానీ అందుకు భిన్నంగా పడమర ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న నైట్ వాచ్‌మెన్ హరికృష్ణ తరగతులు ముగియగానే ఉపాధ్యాయులు, విద్యార్థులు వెళ్లిపోయిన అనంతరం రాత్రి వేళ, పాఠశాల సెలవులువ వచ్చినప్పుడల్లా స్నేహితులతో కలిసి ఎంజాయ్ చేస్తున్నాడు. పాఠశాల గదులకన్నింటికి తాళం వేసి టివి ఉన్న గదిలో లోపల తలుపులకు తాళం వేసుకొని స్నేహితులతో టీవీలో సినిమాలు, వీడియోలు చూస్తున్నారు. ఆ టీవీలో సినిమాలే కాక వారికి ఇష్టం వచ్చిన వీడియోలను చూస్తుండవచ్చని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పాఠశాలకు సంబంధించిన ఇంటర్నెట్‌ను ఉపయోగించి టివి చూడడం వల్ల డేటా అయిపోతే విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు ఉపాధ్యాయులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో ప్రభుత్వం లక్ష్యం కూడా నెరవేరని పరిస్థితి ఉంటుంది. వాచ్‌మెన్‌కు పాఠశాల ప్రధాన గేటు తాళం చేతులు మాత్రమే ఇవ్వాల్సి ఉంది. అయితే అందుకు భిన్నంగా పాఠశాల గదుల తాళంచెవిలు వాచ్‌మెన్ వద్ద ఎలా ఉన్నాయి..? ఎవరిచ్చారని స్థానిక గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గతంలో పాఠశాలలో చోరీలు జరగడంతో నివారించేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ నైట్ వాచ్‌మెన్ తన స్నేహితులతో టీవీ చూస్తూ ఎంజాయ్ చేయడం పట్ల స్థానికులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు సిబ్బంది పర్యవేక్షణ లోపం వల్ల ఇష్టారాజ్యంగా నైట్ వాచ్‌మెన్ వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు నైట్ వాచ్‌మెన్ వ్యవహార శైలిపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పాఠశాల తరగతి గదిలో టివి చూస్తున్న నైట్ వాచ్‌మెన్, అతడి స్నేహితులు


పువ్వాడ భాస్కర్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

వైల్డ్‌లైఫ్ వార్డెన్ భాస్కర్‌కు సన్మానం

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ హానరరీ వైల్డ్‌లైఫ్ వార్డెన్‌గా నియమితుడైన ఆత్మకూరు వాసి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పువ్వాడ భాస్కర్‌ను ఆదివారం వెలుగోడు, బండి ఆత్మకూరు మండలాల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి వైశ్యులను గుర్తించినందుకు, సిఎం జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు లాలం రమేష్ గుప్తా, లాలం రామకృష్ణయ్య, శివ, మల్లికార్జున, జూటూరు నాగ పుల్లయ్య, లక్ష్మీ నారాయణ, లాలం సత్యనారాయణ, జూటూరు శ్రీనివాసులు, శివ లక్ష్మీనారాయణ, రామచంద్రుడు, బండి ఆత్మకూరు మధుసూదన్ గుప్తా, అయిత శేఖర్, లింగాపురం జనార్ధన్, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టనంలోని కసెట్టి సుబ్బమ్మ బాలాజీ కళ్యాణ మండపంలో వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐఎంఏ మహిళా విభాగం, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో ఆదివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి, శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 500 మంది వికలాంగులకు నూతన వస్త్రాలను, దీర్ఘకాలిక జబ్బులకు నెలవారి మందులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవం ప్రతి ఏటా వెయ్యి మందితో నిర్వహించేవారమని, ఈ సారి 500 మందితో పట్టణంలో ఉన్న వారితో నిర్వహించామని తెలిపారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ వికలాంగులు ఆత్మస్థైర్యంతో, స్వశక్తితో ముందుకు సాగాలని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరిస్తారని కోరారు. మెప్మా అధికారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వికలాంగులు పొదుపు గ్రూపుల్ని ఏర్పాటు చేసుకుని అభివృద్ధి పథంలో కొనసాగాలన్నారు. వైద్యులు సహదేవుడు, అనిల్, వసుధ, కల్పన, అరుణకుమారి, నాగమణి, శైలజ, మాధవి, మణిదీప్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, భవనాసి నాగ మహేష్ ప్రసంగించారు. కార్యక్రమంలో బాలాజీ కళ్యాణ మండపం చైర్మన్ కశెట్టి కృష్ణమూర్తి, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమణయ్య, కార్యదర్శి చలపతి, ఉపాధ్యక్షులు వెంకటరావు, మాజీ అధ్యక్షులు హనీఫ్ ఖాన్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్లలోని మండల, ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో, భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఐఆర్టీలు మౌలాబి, నూర్ భాష, ప్రత్యేక ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఆటల పోటీలలో గెలుపొందిన వికలాంగ విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. **వెలుగోడు :** వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 64వ ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని మండలకమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్ ఆధ్వర్యంలో బృందావన్ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ లారం రమేష్, జిల్లా కోఆప్షన్ మెంబర్ సులేమాన్ హాజరై మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో అన్నదానం, బుడ్డా శేషారెడ్డి, డాక్టర్ జాకీర్ సహకారంతో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ ఇంతియాజ్, రహంతుల్ల, నురుల్లమీన్, రవిగౌడ్, మాలి, సుంకమ్మ, ఎల్లమ్మ, ముక్తరున్, సుమతి, నాగశేసులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** విజయానికి అవిటితనం ఆటంకం కాదని మెప్మా అధికారిని శాంతకుమారి అన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని నందికొట్కూరు మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిస్మిల్లా విభిన్న ప్రతిభావంతుల సంఘానికి, స్వయంకషి విభిన్న ప్రతిభావంతుల సంఘానికి బ్యాంకు చెక్కులను అందజేశారు. మెప్మా సిబ్బంది, సిఒలు, ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలు, టిఎల్ఎఫ్‌లు పాల్గొన్నారు.

నంద్యాల : జ్యోతిప్రజ్వలన చేస్తున్న ముఖ్య అతిథులు

కొలిమిగుండ్ల : బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నందికొట్కూరు : బహుమతులు అందజేస్తున్న దృశ్యం

జనసేన పార్టీలో చేరిన వైసిపి కార్యకర్తలు

వైసిపి నుంచి జనసేనలో చేరిక

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండల కేంద్రానికి చెందిన వైసిపి కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. ఆదివారం ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ తాలూకా నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సమక్షంలో రుద్రవరంకు చెందిన వైసిపి కార్యకర్తలు మోల్కా శ్రీనివాసులు, మోల్కా నాగేంద్ర, గండికోట గురుస్వామి, మేకల శ్రీనివాసులు, మోల్కా మహేష్, నరసింహ, పి.రామయ్య, బీగాల ప్రసాద్, బోయ నాగరాజు, గండికోట చిన్న రాముడు, 100 కుటుంబాలకు చెందిన వారు జనసేన పార్టీలో చేరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెల విశ్వనాథరెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డి, పసల వీరయ్య, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

గుండంలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని మద్దిలేటి స్వామి దేవస్థానంలోని నీటి గుండంలో పడి చిన్న రాజుపాలెం తండాకు చెందిన సుగాలి శ్రీకాంత్ నాయక్(40) మృతి చెందాడు. ఆదివారం పోలీసులు ఈతగాళ్ల సహాయంతో సుడిగుండంలో పడి మృతి చెందిన సుగాలి శ్రీకాంత్ నాయక్ మృతదేహాన్ని బయటకి తీశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామిరెడ్డి తెలిపారు

ఘనంగా యాదవ కార్తీక వన మహోత్సవం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డు బ్రహ్మం గారి మఠంలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహించారు. ముందుగా పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉసిరి చెట్టు దగ్గర పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి బ్రహ్మం గారి మఠం దగ్గరికి చేరుకొని కార్తీక వనభోజనాలు చేశారు. కార్యక్రమంలో బిజినేముల సర్పంచి జి.రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యకులు జె.లక్ష్మీనరసింహ యాదవ్, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎం.బాలస్వామి యాదవ్, తూడిచెర్ల మాజీ సర్పంచి కె.వెంకటేశ్వర్లు యాదవ్, యాదవ సంఘం నాయకులు శెట్టిమాన్ మధు యాదవ్, జాల రామ్మోహన్ యాదవ్, బొల్లవరం ఉప సర్పంచి సురేష్ యాదవ్, మేకల రవి యాదవ్, జాల సురేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, భాస్కర్ యాదవ్, శంకర్ యాదవ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వనభోజనంలో పాల్గొన్న యాదవులు

తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు పట్ల సంబరాలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా ఆళ్లగడ్డ నాయకులు బాణాసంచా పేల్చి, స్వీట్లు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సంబరాలు అంబరాన్నంటాయి. ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ బాషా మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబ నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంసుల్ హాక్, పసుపులేటి నరసింహుడు, పాపాజి, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంజీవ కుమార్, మహబూబ్ బాషా, వలి, రఫీ, ఖాసీం, ఆన్సర్, సిద్ధు, ఖాజా, సుభాన్, రాము, దస్తగిరి, అహమ్మద్ హుస్సేన్, జ్వాల తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడంతో నంద్యాలలో జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ పిలుపుమేరకు పిసిసి డెలిగేట్ మసూల్దార్ ఫారుక్ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు. గాంధీచౌక్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ప్రజలకు స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరీ మసూల్దార్ అబ్దుల్ రహమాన్, సేవాదల్ రాష్ట్ర సెక్రెటరీ మస్తాన్ ఖాన్, మైనారిటీ నాయకులు మహమ్మద్ రఫీ, అహ్మద్ హుస్సేన్, ప్రసాద్, హుస్సేన్ వలి, దాస్ తదితరులు మాట్లాడారు. కెసిఆర్ కుటుంబ నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, డీకే శివకుమార్, మాణిక్యరావు ఠాక్రే వారి బృందం, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ భట్టి విక్రమార్క తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేసిన కృషి వల్ల తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. **పాములపాడు :** తెలంగాణలో కాంగ్రెస్ విజయం పట్ల పాములపాడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జాల రామసుబ్బయ్య ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి విజయోత్సవాలు నిర్వహించారు. పాములపాడులో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించి జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ప్రధాన సెంటర్లో టపాకాయలు పేల్చి కేకులు కట్ చేసి స్వీట్లు పంచారు. నాయకులు రవిబాబు, ఇబ్రహీం, నూర్‌బాషా, పాల మాబాషా, నాగేశ్వరరావు, పెద్ద సుబ్బయ్య, అంకన్న, వీరన్న, నాగశేషన్న, కాజా తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : హుస్సేన్ భాషకు స్వీటు తినిపిస్తున్న నాయకులు

నంద్యాల : మహిళకు స్వీటు తినిపిస్తున్న నాయకులు

పాములపాడు : కేక్ కట్ చేస్తున్న నాయకులు

సగర సంఘీయుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సగర సంఘీయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రథమ నంది దేవస్థానంలో సగర (ఉప్పార) సంఘీయుల కార్తీక వనభోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉప్పర సంఘీయులు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వాటిని తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్తీక మాసంలో ఇలా కుటుంబ సభ్యులంతా కలిసి వనభోజ ఉత్సవాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

ఉప్పర కులస్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే శిల్పా రవి

భారాలతో ప్రజల నడ్డి విరుస్తున్న వైసిపి

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కరెంట్ బిల్లులు దారుణంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ ప్రజావేదిక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కరెంటు బిల్లులు ఇప్పటికి 9 సార్లు పెంచి ప్రజల సొమ్ము దోచుకుంటోందని అన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రకటించిన 6 పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, బిసి అభిమానులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** రాష్ట్ర భవిష్యత్తు బాబు ష్యూరిటీతోనే సాధ్యమని టిడిపి డోన్ నియోజవర్గ ఇన్చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్యాపిలిలోని మంగళ గేరిలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని 38, 39వ బూత్‌లలో చేపట్టారు. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గడ్డం అంకిరెడ్డి, రామసుబ్బయ్య, రామ్మోహన్ యాదవ్, చిన్న సుంకయ్య, ఎస్‌కె వలి, చల్లావీర, మౌలాలి రెడ్డి, రామాంజినేయులు, ఖాజాపీర్, ప్రతాప్, బాల్ రెడ్డి, రాజు, ధనం మధు, జనసేన నాయకులు చంద్ర, మధు, సునీల్ తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా పేర్కొన్నారు. పట్టణంలోని బీసీ కాలనీలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, ఎంపీటీసీ సభ్యులు షబ్బీర్, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణ, 2వ వార్డు మెంబరు లాయర్ నాగేంద్ర రెడ్డి, నాయకులు వెల్కమ్ అల్తాఫ్ హుస్సేన్, ఖాదర్ భాషా, టిప్ టాప్ కలాం, హమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలనకు విసిగి పోయిన రాష్ట్ర ప్రజలు టిడిపి పాలన కోసం ఎదురు చూస్తున్నారనిమండల కన్వీనర్ లాయర్ నరసింహ రెడ్డి, ఈదుల ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మల్లెవేముల గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రి, శేఖర్ రెడ్డి, ప్రమోద్, గోపాల్, రమేష్, పుల్లయ్య, కన్నా తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమవుతుందని మాజీ మంత్రి అఖిలప్రియ అన్నారు. నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలం కొండాపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక నిర్వహించి టిడిపి ప్రవేశపెట్టిన పథకాలను వివరించి అనంతరం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివద్ధి చెందుతుందని, రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు.

ఆళ్లగడ్డ : మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

కొలిమిగుండ్ల : భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

ప్యాపిలి : కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

బనగానపల్లె : కరపత్రాలను పంపిణీ చేస్తున్న బిసి ఇందిర

చాగలమర్రి : కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు